dctelugu.com
డిస్ట్రిక్ కాలమ్
జిల్లాల వార్తావాహిని
e-PAPER

కరీంనగర్ | 20 మంగళవారం,అక్టోబర్ 2026







# వాషింగ్టన్ డి.సి.లో ఘనంగా బతుకమ్మ, దసరా వేడుకలు.

**గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దంపతులు**

పెద్దపల్లి డీసీ

అమెరికాలోని వాషింగ్టన్ డి.సి.లో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ, దసరా వేడుకల్లో పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి దాసరి పుష్పలత రెడ్డి  పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ వ్యవస్థాపకులు, చైర్మన్ కల్వల విశ్వేశ్వర్, కార్యవర్గ సభ్యులు లిదాసరి మనోహర్ రెడ్డి దంపతులను ఘనంగా సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, మొట్టమొదటగా  పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు విజయదశమి దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన బతుకమ్మ, దసరా పండుగలను విదేశాల్లో సైతం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం సాగిన పోరాటంలో ప్రజలు, విద్యార్థులు, ఉద్యోగులు, ఉద్యమకారులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఎన్నో త్యాగాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. విదేశాల్లో నివసిస్తున్న తెలంగాణ ప్రజలు తమ



మాతృభూమి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ, బతుకమ్మ, దసరా వంటి పండుగలను భావితరాలకు పరిచయం చేయడం ద్వారా తెలంగాణ మూలాలతో అనుబంధాన్ని కొనసాగిస్తున్నారని అన్నారు. గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ చేస్తున్న ఇటువంటి కార్యక్రమాలు తెలంగాణ సంస్కృతి, ఐక్యతను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేందుకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ తెలంగాణ అసోసియేషన్ చైర్మన్ కల్వల విశ్వేశ్వర్ గారు, కార్యవర్గ సభ్యులు, అమెరికాలో నివసిస్తున్న తెలంగాణవాసులు తదితరులు పాల్గొన్నారు.



dctelugu.com

# డిస్ట్రిక్ కాలమ్

జిల్లాల వార్తావాహిని

e-PAPER

కరీంనగర్ | 20 మంగళవారం,అక్టోబర్ 2026




# జాతీయ ఆయుష్ మిషన్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల

# ఆహ్వానం....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- **అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పోస్టుల భర్తీ**
- **అక్టోబర్ 22, నుంచి 27 వరకు దరఖాస్తుల స్వీకరణ**

పెద్దపల్లి డీసీ :
పెద్దపల్లి జిల్లాలో జాతీయ ఆయుష్ మిషన్ కార్యక్రమం కింద ఆయుష్ పబ్లిక్ హెల్త్ ప్రోగ్రామ్‌లను నిర్వహించడానికి, తెలంగాణ సికింద్రాబాద్ ఆయుష్ శాఖ డైరెక్టర్ పరిపాలనా నియంత్రణలో పనిచేయుటకు అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన వివిధ కేటగిరీల పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**ఖాళీలు, వేతనం, అర్హతల వివరాలు:**

ఆయుష్ మెడికల్ ఆఫీసర్ 03 పోస్టులు
వేతనం: రూ. 40,000/- (నెలకు)
అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ, బోర్డు నుండి ఆయుర్వేద, యునాని, హోమియోపతి, నేచురోపతి విధానంలో కనీసం 4½ సంవత్సరాల క్రమబద్ధమైన విద్య నభ్యసించి, 1 సంవత్సరం విధిగా ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన డిగ్రీ కలిగి ఉండాలి.

ఫార్మాసిస్ట్ (01) పోస్ట్ వేతనం: రూ. 15,000 నెలకు అర్హత: డి.ఫార్మసీ , బి.ఫార్మసీ, ఫార్మా-డి ఉత్తీర్ణులై ఉండాలని, తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్‌లో తప్పనిసరిగా రిజిస్టర్ అయి ఉండాలి.

సైకోసోషల్ కౌన్సెలర్ (01) పోస్ట్ , వేతనం: రూ. 500/- (ప్రతి సెషన్‌కు / సంవత్సరానికి కనీసం 200 విజిట్స్), అర్హత: మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ (MSW) పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

యోగా ప్రొఫెషనల్ (01) పోస్ట్ ,?వేతనం: రూ. 28,000/- (నెలకు), అర్హత: కనీసం 4 సంవత్సరాల క్రమబద్ధమైన విద్యతో పాటు 1 సంవత్సరం కంపల్సరీ ఇంటర్న్‌షిప్‌తో కూడిన నేచురోపతి డిగ్రీ, గుర్తింపు పొందిన యూనివర్సిటీ/బోర్డు నుండి 'డిప్లొమా ఇన్ నేచురోపతి అండ్ యోగిక్ సైన్సెస్ పూర్తి చేసి ఉండాలని సూచించారు.

అభ్యర్థుల వయస్సు 18 నుండి 44 సంవత్సరాల మధ్య ఉండాలి. (ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు 5 సంవత్సరాలు, ఎక్స్-సర్వీస్‌మెన్ అభ్యర్థులకు 3 సంవత్సరాల వయోసడలింపు ఉంటుంది.

**దరఖాస్తు ఫారమ్, పూర్తి సూచనలను**

https://www.peddapalli.telangana.gov.in
పెద్దపల్లి జిల్లా అధికారిక వెబ్‌సైట్ నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
దరఖాస్తు రుసుము రూ. 300/- డిమాండ్ డ్రాఫ్ట్ (DD - SBI A/C No: 45472549072) ను "GOVT. HOMOEO DISPENSARY DHARMARAM" పేరున తీసి దరఖాస్తుకు జతపరచాలి.

నింపిన దరఖాస్తు ఫారమ్‌లను అవసరమైన సర్టిఫికెట్ల సెల్ఫ్-అటెస్టెడ్ జిరాక్స్ కాపీలతో సహా అక్టోబర్ 22, నుంచి 27 వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు పెద్దపల్లిలోని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో నేరుగా గానీ, రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా సమర్పించవచ్చుని. గడువు దాటిన తర్వాత వచ్చే దరఖాస్తులు తిరస్కరించబడతాయని తెలిపారు. 10వ తరగతి ,ఇంటర్మీడియట్ సర్టిఫికెట్, అర్హత పరీక్ష పాస్ సర్టిఫికెట్ అన్ని సంవత్సరాల మార్క్స్ మెమోలు, బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (మెడికల్ ఆఫీసర్లకు)

తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఫార్మాసిస్ట్ పోస్టుకు) తహశీల్దార్ జారీ చేసిన కుల ధృవీకరణ పత్రం, 4వ తరగతి నుండి 10వ తరగతి వరకు స్టడీ సర్టిఫికెట్లు (ప్రైవేట్ అభ్యర్థులకు రెసిడెన్స్ సర్టిఫికెట్), దివ్యాంగులు (PH) సర్టిఫికెట్ ఎక్స్-సర్వీస్‌మెన్ కోటా అభ్యర్థులకు సంబంధిత సర్టిఫికెట్లు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో అక్నాలెడ్జ్‌మెంట్ కార్డ్. అర్హత పరీక్షల్లో సాధించిన మార్కులు, వెయిటేజీ, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుందని, మెరిట్ జాబితాను జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో ప్రచురించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.


కరీంనగర్ టౌన్ గోల్డ్, సిల్వర్ & జ్యువెల్లరీ మర్చంట్ వెల్ఫేర్ అసోసియేషన్
(రి.నెం. 2/2010)
తేది: 19/10/2026
సమయం : ఉ॥ 11-00 గంటలకు

| వస్తువు | తులం ధర | 10 గ్రా॥ ధర |
|---|---|---|
| బంగారం ధర 999 | 174490 | 149600 |
| వెండి ధర 999 | 2519 | 2160 |
| ఆర్నమెంట్ ధర + (10%) తరుగు | | 139130 |

# ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్ లో ఉంచొద్దు

**కరీంనగర్ కలెక్టర్ చిత్రా మిశ్రా**



కరీంనగర్ డీసీ :
ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్ లో ఉంచకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ చిత్రా మిశ్రా.. సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, అధికారులతో కలిసి ప్రజల నుంచి 44 అర్జీలు స్వీకరించారు. అత్యధికంగా కరీంనగర్ నగరపాలికకు 19 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సోమవారం కల్లా శాఖల లాగిన్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే సోమవారం నుంచి మొదటి గంటలో పెండింగ్ దరఖాస్తులను ప్రత్యక్షంగా పరిశీలిస్తానని.. ఈ లోగా అధికారులు లాగిన్ లో ఉన్న దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్లు కాళీ చరణ్, మాధవి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో వైభవంగా సద్దుల బతుకమ్మ

**కొత్తపల్లి, అక్టోబర్ 19 డీసీ**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని కొత్తపల్లి లో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఆడపడుచులు తిరక్క పూలతో రంగురంగుల అందమైన బతుకమ్మలు పేర్చి గౌరమ్మను పూజించి సాంప్రదాయ బతుకమ్మ పాటలతో ఆడి పాడి మురిసిపోయారు. సాధారణంగా తొమ్మిదవ రోజు జరుపుకునే సద్దుల బతుకమ్మ వేడుకలు కొత్తపల్లిలో ఇందుకు భిన్నంగా పదవరోజు సద్దుల బతుకమ్మ ఆడుకునే సాంప్రదాయం ఉన్నందున 10వ రోజు కొత్తపల్లిలో బతుకమ్మ వేడుక వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్లు వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్ శ్రీబ బతుకమ్మ వేడుకల నిర్వహణ కొరకు తగిన విధంగా ప్రత్యేకమైన సదుపాయాలు ఏర్పాటు చేశారు. కార్పొరేటర్ కవిత చంద్రశేఖర్ స్థానిక మహిళలతో బతుకమ్మ వేడుకలలో పాల్గొని ఉత్సాహపరిచారు.




## బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న రిసార్టు అధినేత బి. ఆర్ .ఎస్ నాయకులు శ్రీకాంత్

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా /అక్టోబర్ 19 డీసీ**



బతుకమ్మ వేడుకలలో కొత్తపల్లి పట్టణంలో రిసార్ట్ అధినేత శ్రీకాంత్ పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు అని అన్నారు. బతుకమ్మ వేడుకలు తెలంగాణ చరిత్రను చేస్తాయని తెలిపారు. బతుకమ్మ ఉత్సవాలలో పాల్గొనడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు ,యువతులు ,యువకులు పాల్గొన్నారు.

